తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
09 జూన్ 2024
సంపుటి : 02
సంచిక :6
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతగా రాహుల్

- సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఆదరణ
- ఎన్నికల్లో ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించారు
- అయినా కాంగ్రెస్ ధైర్యంగా నిలబడి గెలిచింది
- సమావేశ వివరాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్

తరంగాలు-న్యూఢిల్లీ,


కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీని ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేతగా బాధ్యతలు చేపట్టాలని సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలిపారు. శనివారం నాడు ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు ఈ సమావేశం సాగింది. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి కేసీ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. సిడబ్ల్యూసీ సమావేశంలో లోక్‌సభ ఎన్నికలపై, ఎన్నికల ఫలితాలపై చర్చించామన్నారు. సీబీఐ, ఈడీ సంస్థలతో కాంగ్రెస్ నేతలను బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు

-మిగతా 2 లో

# అస్తమించిన అక్షర యోధుడు

- అస్వస్థతలో ఆస్పత్రిలో తుదిశ్వాస
- ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్






హైదరాబాద్-తరంగాలు

తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంతలోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లావారు జామున రామోజీరావు

-మిగతా 2 లో



## నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

-ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆర్టీసి

హైదరాబాద్, తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది.. ఆదివారం జరగనున్న గ్రూప్ 1 పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నేపథ్యంలో

-మిగతా 2 లో



## ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలకు అభినందనలు

తరంగాలు-న్యూఢిల్లీ,

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీతో భేటీ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం, పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశానికి ఆయన

-మిగతా 2 లో



## నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

సమగ్ర విచారణ జరపాలన్న కెటిఆర్

హైదరాబాద్,
నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. హై లెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై

-మిగతా 2 లో

# నేడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం



- మోడీతో ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి
- ప్రమాణస్వీకారోత్సవానికి ముస్తాబైన రాష్ట్రపతి భవన్
- సాయంత్రం 7.15 గంటలకు ప్రమాణ కార్యక్రమం
- ఢిల్లీ అంతటా భద్రత కట్టుదిట్టం..కమెండోల పర్యవేక్షణ
- ఢిల్లీకి చేరుకుంటున్న విదేశీ ప్రముఖులు

తరంగాలు-న్యూఢిల్లీ,

నరేంద్రమోదీ మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా ప్రమాణం చేస్తారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణం చేస్తారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని, మంత్రులతో ప్రమాణం చేయిస్తారు. మోడీ వరుసగా మూడోసారి ప్రమాణం చేయడం ద్వారా తొలిప్రధాని నెహ్రూ రికార్డును సమం చేయబోతున్నారు. ఇప్పటికే 2014, 2019ల్లో ఆయన రెండు పర్యాయాలు ప్రధానిగా

-మిగతా 2 లో



## రామోజీ మృతి పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

- పత్రికా రంగంలో రామోజీ సేవలు అమోఘం
- నివాళి అర్పించిన మాజీ సిఎం కెసిఆర్
- భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన కెటిఆర్ తదితరులు

తరంగాలు-హైదరాబాద్

ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87 మృతి పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ

-మిగతా 2 లో



## ఆరోగ్యశ్రీపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- కొత్తగా మరో 65 కొత్త చికిత్సా విధానాలు అమలు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో చికిత్సలకు మరో 65 కొత్త చికిత్సా విధానాలు అమలు చేసేందుకు సర్కార్ సిద్ధమైంది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద యాంజియోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నుముక వంటి ఖరీదైన వ్యాధులకు చికిత్స, ప్రస్తుతం అమల్లో ఉన్న ఆరోగ్యశ్రీ పథకంలోని చికిత్సల ప్యాకేజీ ధరలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటికి

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

(మొదటి తరువాయి)

తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని.. రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్లడించారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాల్వడం జరిగిందని సజ్జనార్ తెలిపారు.

# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

(మొదటి తరువాయి)

హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ నేతలతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. ఇదిలావుంటే పార్టీ మంచి ఫలితాలు సాధించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలను సిఎం రేవంత్ అభినందించారు. ఇదిలావుంటే తెలంగాణలో నామినేటడె పోస్టుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై చర్చించనున్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్సి కూడా పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు కూడా హాజరు అయ్యారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు అత్యంత సన్నిహితులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరికీ సీట్లు ఇచ్చే అవకాశం లేదు. అలాంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇద్దరు ముగ్గురు నేతలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తదుపరి పక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

# నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

(మొదటి తరువాయి)

కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (?4, -1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేటీఆర్ కేంద్రం ముందుంచారు. గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో టాప్ 5 ర్యాకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నాం.గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రామాణిక పద్ధతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతుంది.

# ఆరోగ్యశ్రీపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కొత్త చికిత్సా విధానాలపై భట్టి విక్రమార్క సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2007లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఈ పథకం కింద 2.84 కోట్ల లబ్దిదారులు ఉన్నారు. ఈ పథకం ద్వారా వీరికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుంది. రాష్ట్రంలో మొత్తం1402 ఆసుపత్రుల అమలులో ఉంది. ప్రస్తుతం ఈ పథకంలో 1672 చికిత్సా విధానాలు అందుబాటులో వున్నాయి. ఇందులో 1375 విధానాలకు ప్యాకేజీ ధరలు పెంచాలని వైద్య నిపుణుల సూచనల మేరకు డిప్యూటీ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీలో అమలులో లేని యాంజియోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నుపూస కు సంబంధించిన 65 అధునాతన చికిత్స విధానాలను ఇకనుంచి ఆరోగ్యశ్రీలో అమలు చేయాలని డిప్యూటీ సీఎం నిర్ణయించారు. వీటికి తోడు ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ లో ఉన్న 98 చికిత్సా విధానాలు రాజీవ్ ఆరోగ్యశ్రీలో చేర్చడం వల్ల దాదాపు రూ.189.83 కోట్ల ఖర్చు ప్రభుత్వంపై పడనుంది. అంతే కాక, 65 కొత్త చికిత్సా విధానాలు అంగీకరించడం ద్వారా ప్రభుత్వం రూ.158.20 కోట్లు ఖర్చు చేయనుంది. ఆరోగ్య శ్రీ పథకం కింద కొత్త చికిత్స విధానాలు, ప్రస్తుత పథకాల ఆర్థిక సవరణకు సంబంధించి రాష్ట్ర సచివాలయంలో మంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షత సమావేశం జరిగింది.

# అస్తమించిన అక్షర యోధుడు

(మొదటి తరువాయి)

అస్తమయం చెందారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై





పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

# లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతగా రాహుల్

(మొదటి తరువాయి)

కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పని అయిపోయిందని చాలా మంది కామెంట్స్ చేశారని.. ఎగ్జిట్ పోల్స్‌పై పోరాటం చేశామని కేసీ వేణుగోపాల్ చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి ఎజెండాను పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించారని కేసీ విమర్శించారు. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషిని సీడబ్ల్యూసీ సమావేశంలో అభినందించామన్నారు. ఓట్లేసిన ప్రజలకు కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నీ అబద్దాలు చెప్పారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సమావేశంలో కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. రాహుల్ గాంధీ చేసిన రెండు యాత్రలు కాంగ్రెస్ గెలుపునకు కలిసి వచ్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమతో కలిసి వచ్చిన కూటమి నేతలకు సైతం కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో కాంగ్రెస్ ముందుంటుందని కేసీ వేణుగోపాల్ ఉద్ఘాటించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుక్విందర్ సింగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తదితర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ ప్రతిపక్ష నేతను ఎన్నుకోవడంతోపాటు పలు అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో కేరళలోని వాయనాడ్ సీటును, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానాల్లో ఘన విజయం సాధించిన రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా ప్రతిపాదించారు. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. పార్లమెంటులో ప్రతిపక్షనేతగా నాయకత్వం వహించడానికి రాహుల్ సరైన వ్యక్తి అన్నారు. ఎన్నికల ప్రచారం, గ్యారంటీలపై కూడా సమావేశంలో చర్చించామన్నారు. ఎన్నికల సమయంలో బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేసినా, కాంగ్రెస్ నేతలను బెదిరించినా.. బీజేపీకి గట్టి పోటీ ఇచ్చామన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు యోధుల్లా పోరాడారని కేసీ వేణుగోపాల్ అన్నారు.

# నేడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం

(మొదటి తరువాయి)

ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడంతో.. ఎన్డీఏ ఎంపీలంతా కలిసి మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. దాంతో ఆయన మూడోసారి పీఎంగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు.

సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ తన నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత జూన్ 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్ర మోదీని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికారికంగా కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే గెలుపుతో మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. 2014, 2019లో కాకుండా ఈ సారి మ్యాజిక్‌ఫిగర్(272)ని బీజేపీ స్వతహాగా సాధించలేకపోయింది. 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దీంతో కూటమిలోని తెలుగుదేశం(టీడీపీ), జనతాదళ్



యునైటెడ్(జేడీయూ), శివసేన కీలకంగా మారాయి. మొత్తం 543 ఎంపీ సీట్లలో ఎన్డీయేకి ప్రస్తుతం 293 ఎంపీ బలం ఉంది. ఇదిలా ఉంటే మోడీ 3.0 సర్కార్‌లో మిత్రపక్షాలకు బెర్తులు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. చంద్రబాబు నాయుడు టీడీపీకి నాలుగు మంత్రిత్వ శాఖలు, నితీష్ కుమార్ జేడీయూకి 2 మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జేడీయూ నుంచి ఇద్దరు సీనియర్ నేతలైన లాలన్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్ల పేర్లను ప్రతిపాదించింది. ప్రస్తుతం టీడీపికి 16, జేడీయూకి 12 సీట్లు ఉన్నాయి. ఇదిలావుంటే అనధికార సమాచారం మేరకు మోడీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా తదితరులు ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న తొలి వ్యక్తిగా నరేంద్రమోదీ గుర్తింపు పొందారు. ప్రమాణస్వీకారం నేపథ్యంలో రాష్ట్రపతి భవన్ పరసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. అదేవిధంగా భద్రతా కారణాల రీత్యా ఢిల్లీని నో ఫ్లై జోన్‌గా కూడా ప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్‌లు, ఎయిర్ బెలూన్స్ లాంటివి ఎగురవేయకుండా నిషేధం విధించారు. కాగా మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్, మాల్దీవ్స్ తదితర దేశాల

# రామోజీ మృతి పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

(మొదటి తరువాయి)

సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా రామోజీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ కూడా రామోజీ మృతి పట్ల సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. రామోజీ గారి మరణం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని ఆయన నిజమైన దార్శనికుడని అభివర్ణించారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఎన్నో అసమానతలు ఉన్నప్పటికీ గొప్ప విజయాన్ని ఎలా సాధించవచ్చో ఆయన జీవితం, ప్రయాణం చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ క్రమంలో తెలుగు మీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. గత దశాబ్దంలో నేను చాలాసార్లు సంభాషించే అవకాశాన్ని పొందానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో రామోజీ రావు పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు పత్రికా రంగంతో పాటు తెలుగు ప్రసార మాధ్యమాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పుకు రామోజీ రావు బీజం వేశారు. ఈనాడు పత్రిక స్థాపించిన తర్వాత, ఈటీవీ ద్వారా ఎల్రక్టానిక్ మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రొఫెషనిలజంతో, విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీ రావు గుర్తుగా నిలిచిపోతారు. తెలుగు భాషాభివృద్ధి కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునేవారు. తెలుగు ప్రజలు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల గురించి గొప్పగా మాట్లాడేవారు. ఎన్నో సందర్భాల్లో ఇదే ఫిలిం సిటీలో వారిని కలుసుకునే అవకాశం తనకు లభించింది. మొబైల్ ఎన్‌సైక్లోపీడియా లాగా అన్ని విషయాలు చెప్పేవారు. రామోజీ మృతి తెలుగు పత్రికా రంగానికే కాకుండా ప్రపంచంలోని తెలుగు వారందరికీ తీరని లోటు అని పేర్కొన్నారు. యూనివర్సల్ స్టూడియో స్థాయిలో రామోజీ ఫిలిం సిటీని నిర్మించాలన్న విజన్ రామోజీ రావుకే ఉండేది. ఆయన ఆలోచనలు, జ్ఞాపకాలు తప్పకుండా భవిష్యత్‌లో అందరికీ స్ఫూర్తిని ఇస్తాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

# గొల్ల,కురుమలకు న్యాయం చేయాలి

**-బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
మండలంలోని వందలాదిమంది గొల్ల కురుమలు గత రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం గొల్ల కురుమలకు సబ్సిడీ కింద గొర్రెలు అందిస్తామని చెప్పిన హామీ కోసం చాలామంది పేద గొల్ల కురుములు అప్పులు తెచ్చి డీడీలు తీసి ప్రభుత్వ ఖాతాలో జమచేసి రెండు సంవత్సరాలుగా వేచి చూస్తున్నా ఇప్పటికీ గొర్రెలు రాక అప్పుల పాలై వీధిన పడ్డ కుటుంబాలను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం వారికి ఎటువంటి న్యాయం చేయకుండా పాత డీడీలను వాపస్ తీసుకోవాలని ఒత్తిడి తెస్తూ వారి డీడీలను తిరిగి ఇచ్చే ప్రయత్నం చేస్తుంది తప్ప రెండు సంవత్సరాలుగా వాళ్ళ డబ్బులను ప్రభుత్వ ఖాతాల్లో ఉంచుకొని వాటి ద్వారా లబ్ధి పొందిన ప్రభుత్వం వారికి ఎటువంటి లబ్ధి చేకూర్చకుండా వారి కుటుంబాలను వీధిన పడేలా చేసిన గత ప్రభుత్వం ,ఇప్పటి ప్రభుత్వం ఆ కుటుంబాలకు ఏ విధమైన సమాధానం చెబుతుందని మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. కొన్ని పేద కుటుంబాలు రెండు రూపాయల వడ్డీకి తీసుకువచ్చి మాకు ఏదైనా లబ్ధి చేకూరుతుందేమో దాని వల్ల మా కుటుంబం బతుకుతుందని ,ఆ గోర్ల సబ్సిడీ ద్వారా అందడంతో కుటుంబం బాగుపడుతుందని ఆలోచనతో అప్పు తెచ్చి డీడీలు తీసి అప్పులు తిరిగి చెల్లించలేక వడ్డీ కడుతూ ఇబ్బందుల పాలవుతున్న కుటుంబాలను గత ప్రభుత్వం, కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం కూడా వారికి న్యాయం చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని డీడీలు తీసిన ప్రతి ఒక్కరికి గొర్రెలు పంపిణీ చేసి ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం తోడ్పడాలని లేకుంటే వారి తరపున పోరాటం చేస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్యే కెఆర్ నాగరాజును కలిసిన

**-జనగామ జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్** హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టీపీసీసీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు శేఖర్ రావు లను జనగామ జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . అనంతరం ఎమ్మెల్యే తో పాటు టీపీసీసీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు శేఖర్ రావు కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట యువ నాయకులు జన్నపరెడ్డి రుగ్వేదరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, సురేందర్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి ఓటమికి నైతిక బాధ్యత వహించి మండల కమిటీ రాజీనామా చేయాలి



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలో బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఓటమికి నైతిక బాధ్యత వహించి బిజెపి మండల కమిటి నాయకులు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు . మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో బిజెపి మండల కమిటి ఆధ్వర్యంలో సరైన ప్రచారం చేయలేక విఫలమైందని ఆరోపించారు . కేవలం డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ వ్యక్తిగత ఇమేజ్ , బీసీ నేత కావడం వల్ల ఓట్లు పడ్డాయి తప్ప పార్టీ పరమైన ఓట్లు కానేకావు అని అన్నారు . పార్టీలో పదవులు అనుభవించుకుంటూ పార్టీకే ద్రోహం చేస్తున్న నాయకులను గుర్తించి అలాంటి వారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి వెంటనే సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు .

## గ్రామీణ వైద్యులపై పెట్టె కేసులను ఆపాలి



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ల గ్రామంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ మాట్లాడుతూ మా ముత్తాతలు , తాతల నుంచి ఇదే వైద్యాన్ని నమ్ముకొని ప్రజలకు సేవలను అందిస్తున్నామని మేమే నిజమైన ధన్వంతరి వారసులం అని అన్నారు . ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ప్రాంత ప్రజలకు కుటుంబ సభ్యుల వలె వైద్య సపర్యలు అందిస్తున్న మాపై నకిలీ వైద్యులని ముద్ర వేసి అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు . మా పొట్ట మీద కొట్టొద్దు అని నేషనల్ మెడికల్ కౌన్సిల్ , రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరుపుతున్న తనిఖీలను వెంటనే ఆపేయాలని కోరారు . ప్రభుత్వం వెంటనే తనిఖీలను , దాడులను ఆపాలని ఆర్డర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు . ఇప్పటిదాకా కేసులు అయిన గ్రామీణ వైద్యులపై వాటిని ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రులు దామోదర రాజనర్సింహ్మని , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని , ఉత్తమ్ కుమార్ రెడ్డిని , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని గ్రామీణ వైద్యులు కోరారు .

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, పట్టబద్రులకు కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులుఎండీ మహబూబ్ ఖాన్**



**నర్సింహుల పేట- తరంగాలు న్యూస్**
నల్గొండ ఖమ్మం వరంగల్ కాంగ్రెస్ పార్టీ మిత్ర పార్టీలు బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మండలం గెలుపు కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పట్టబద్రులకు ఎండీ. మహబూబ్ ఖాన్ పత్రిక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. అడ్డంకులు ఎన్ని వచ్చిన వారిని ఎదుర్కొని తీన్మార్ మల్లన్న గెలుపు పొందారని,తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నిరంతరంగా శ్రమించిన రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కు ప్రత్యేక

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య





**- బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన అందుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ అన్నారు. శనివారం మిర్యాలగూడలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ నియోజకవర్గ వ్యాప్తంగా దామరచర్ల మండల కేంద్రంలోని జడ్పిహెచ్ హై స్కూల్, మిర్యాలగూడ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ లలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.గర్ల్స్ హైస్కూల్ నందు వర్షం పడినప్పుడు స్కూల్ పరిసరాలు బురద మయంగా మారి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్కూల్ పరిసరాలలో మట్టిని పోయించి చదును చేయించారు. అదేవిధంగా దామరచర్ల మండల కేంద్రంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వచ్చేలా పిల్లలను మోటివేట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడి ఈడు కలిగిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా విద్యార్థులను తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు .ఆర్థిక ఇబ్బందులతో పిల్లలు నిరక్షరాస్యులుగా ఉండిపోకూడదన్నారు.నా మిర్యాలగూడలో భవిషత్తులో నిరక్షరాస్యత పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కృషిచేస్తున్నానని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో విద్యాభ్యాసం చేస్తూ ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చి దిద్దాల్సిన బాధ్యత వారి పైనే ఉందన్నారు.మేము కూడా నెలలో ఒకటి, రెండు రోజులు అకస్మిక తనిఖీలు చేస్తామని డ్యూటీలో లేని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే విద్యార్థుల నుంచి వారి తల్లి తండ్రుల నుంచి విద్యా బోధనల పై విద్యార్థుల క్రమశిక్షణ పై మార్పులను అడిగి తెలుసుకుంటామన్నారు.మధ్యాహ్నం భోజనం కూడా నాణ్యతను పాటిస్తూ విద్యార్థులు ఆసక్తిగా తినేలా ఉండాలని అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేను ప్రకటించిన విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 29 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసే అయాలకు నా జీతం నుంచి వేతనంగా ఇస్తానని హామీ ఇచ్చారు.అతిత్వరలో ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాల్లో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి , ప్రత్యేక బహుమతి అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 311వ రోజు అన్నదానం

**-మద్రిపల్లి ధాన్విక రెండవ పుట్టినరోజు సందర్భంగా అనాథ వృద్ధులకు అన్నదానం...**
**-యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ.**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం, రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన మద్రిపల్లి రఘుపతి - స్రవంతి దంపతుల కుమార్తె మద్రిపల్లి ధాన్విక రెండవ పుట్టినరోజు సందర్భంగా మద్రిపల్లి రఘుపతి - స్రవంతి దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 311వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మద్రిపల్లి రఘుపతి - స్రవంతి , మద్రిపల్లి ధాన్విక , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు రామోజీరావుకు ఘన నివాళులు అర్పించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో అక్షరయోధుడు , ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత , పద్మ విభూషణ్ గ్రహీత,చెరుకూరి రామోజీరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా తెలుగు జాతికి వెలుగులు నింపిన, పత్రిక రంగంలో నూతన ఒరవడి సృష్టించి , ఈనాడు గ్రూప్ సంస్థలు స్థాపించి ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి కల్పించారని, మరియు పత్రిక మీడియా రంగానికి ఆయన మృతి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ పేరు పెట్టాలి

## -మోకుదెబ్బ రమేష్ గౌడ్...



**తరంగాలు/నర్సంపేట**

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ పేరు పెట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసి నందున జనగామ జిల్లా కు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన విదంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ పేరు పెట్టెందుకు జీఓ జారీ చేయాలన్నారు. గతంలో మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడ ఆత్మీయ సమావేశం లో గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, మొపెడ్లు ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చనందునే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 12 శాతం ఉన్న గౌడ కులస్తులు రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఓట్లేసి గెలిపించారని పేర్కొన్నారు. ప్రజాపాలన అని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌడ కులస్తుల సంక్షేమం కోసం మోకులు, మోపేడ్ లు అందించాలన్నారు. ఎక్స్ గ్రేషియా ఎంపికకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తి వేయాలని, గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, తాడి కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**మోకుదెబ్బ పట్టణ ఉపాధ్యక్షులు గా కోటేశ్వర్ గౌడ్**

నర్సంపేట పట్టణానికి చెందిన గుండెబోయిన కోటేశ్వర్ (కోటి )గౌడ్ ను మోకుదెబ్బ పట్టణ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నియామకం పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గుండెబోయిన కోటి గౌడ్ , దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్,,గౌడ సంఘం సీనియర్ నాయకులు బొమ్మగాని సదానందం గౌడ్, పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పిల్లల సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బండి రాజయ్య గౌడ్, బొట్టు పెద్ద మనిషి బొమ్మగాని రవీందర్ గౌడ్,బొమ్మగాని రాజయ్య గౌడ్ మాజీ అధ్యక్షులు,కార్యదర్శి బొమ్మగాని సుధాకర్ గౌడ్, డైరెక్టర్ లు గాజర్ల బుచ్చయ్య గౌడ్,చీకటి చిరంజీవి గౌడ్,బొమ్మగాని సారంగపాణి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠా అరెస్టు




**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

భారీ స్థాయిలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్, దామెర పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 50 లక్షల విలువ గల 192 కిలోల గంజాయితో పాటు ఒక కారు మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.గజ్జి సహదేవ్ (29), గోరికొత్తపల్లి, భూపాల్‌పల్లి జిల్లా. ప్రస్తుతం పెగడపల్లి డబ్బాలు వద్ద నివాసం వుంటున్నాడు. 2. జై యోగేశ్వర్ (27), సోమన్నెర్, ఆహ్మద్‌నగర్, షిరిడీ, మహారాష్ట్ర, 3.సోమనదత్ రాందాస్ కాలాటి (24), కలాట్ వాడి, బీడ్ జిల్లా మహారాష్ట్ర కు చెందినవారు కాగా ప్రస్తుతం మరో ముగ్గురు నిందితులు 1)పాండు, నివాసం కూరమనూర్, ఒరిస్సా 2)లక్ష్మీ తాటే, 3) వికాస్ తాటే నివాసం పంచవటి, మహారాష్ట్ర ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు గజ్జి సహదేవ్ కారుడ్రైవర్ గా జీవనం కొనసాగిస్తుండగా ఇదే నిందితుడికి మిగితా నిందితులతో పరిచయం అయింది .ఈ పరిచయం కాస్త స్నేహంగా మారింది. వీరందరు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు మండలం, తునగొండ గ్రామ పరిసరాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలించి గంజాయిని ఎక్కువ ధరకు విక్రయించేవారు. ఇదే తరహాలో గజ్జి సహాదేవ్ పోలీసులు అరెస్టు చేసిన మిగితా నిందితులతో కల్సి తునుగొండలో 192 కిలోల గంజాయిని కొనుగోలు చేసి దానిని రెండుకిలోల చొప్పున 96 ప్యాకెట్ల లో ప్యాక్ చేసి కారులో ఎవరికి అనుమానం రాకుండా భద్రపర్చి, చింతూరు నుండి ఏటూరునాగారం, ములుగు మీదుగా మహారాష్ట్రకు నిందితులు కారులో గంజాయిని తరలిస్తున్నట్లుగా పోలీసులకు అందిన పక్కా సమచారం తో శనివారం ఉదయం టాస్క్ ఫోర్స్ , దామెర పోలీసులు తమ పరిధిలో శ్రీహర్ష స్కూల్ ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గుర్తించిన నిందితులు కారులో తప్పించుకుని పారిపోయే క్రమంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తమయి నిందితుల కారును అడ్డగించి కారును తనిఖీ చేయగా కారులో గంజాయి ప్యాకెట్లను గుర్తించిన పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో గజ్జి సహదేవ్‌పై గతంలో హనుమకొండ, ఏనుకూరు, పర్కాల పోలీస్ స్టేషన్లలో గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడ్డ కేసులు నమోదుకాబడ్డాయి. ఈ ముఠా సభ్యులను అరెస్టు మరియు గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్, ఇన్స్‌స్పెక్టర్లు సార్లరాజు, ఎస్.రవికుమార్, ఎస్.ఐలు నిస్సార్‌పాషా, శరత్‌కుమార్, దామెర ఎస్.ఐ అశోక్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ హెడ్‌కానిస్టేబుళ్ళు అశోక్, కృష్ణ, కానిస్టేబుళ్ళు సురేష్, శ్రీనివాస్, అంజయ్య, విజయ్‌కుమార్, శ్రీనివాస్, అష్పల్‌ఖాన్, సతీష్,నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కామ్రేడ్ భగవాన్ దాస్ ఆశయాలను కొనసాగించాలి...

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...





**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

కామ్రేడ్ బి.ఆర్ భగవాన్ దాస్ ఆశయాలను కొనసాగించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం కామ్రేడ్ బి.ఆర్ భగవాన్ దాస్ 94వ జయంతి సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నక్కలగుట్ట జంక్షన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ నగరానికి నేడు మంచి నీళ్ళు వచ్చాయంటే కామ్రేడ్ బిఆర్ భగవాన్ దాస్ యొక్క పోరాటాల ఫలితమేనని అన్నారు. మరోవైపు వరంగల్ జిల్లాలో కార్మిక సంఘాలను స్థాపించి వారికి ఉపాది అవకాశాలను కల్పించిన ఘనత భగవాన్ దాస్ కే దక్కుతుందని అను కొనియాడారు. హమాలి..రిక్షా..టైలర్ వర్కర్స్ ఒక్కటేమిటి వరంగల్ నగరంలో కార్మిక సంఘాల నిర్మాణం చేసి సంఘటిత అసంఘటిత కార్మికుల కోసం పోరాటాలు చేసిన ఘనత బిఆర్ భగవాన్ దాస్ దేనని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు గారు అన్నారు. భగవాన్ దాస్ ఆశయ సాదన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాల మహానాడు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారాలకు ప్రయత్నిస్తా

**తరంగాలు-కుత్బుల్లాపూర్**

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.పలు కాలనీలలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.



# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు

## - తీన్మార్ మల్లన్న టీం క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ రిపోర్టర్ వేర్పుల మహేష్



**తరంగాలు/తొర్రూర్**

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు పాలకుర్తి నియోజకవర్గం క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ రిపోర్టర్ వేర్పుల మహేష్ తెలిపారు. శుక్రవారం రాత్రి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ గా గెలిచిన సందర్భంగా శనివారం రోజున తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలే ఎజెండాగా తీన్మార్ మల్లన్న పోరాడుతూ ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన,ఎవరు అన్ని కేసులు పెట్టిన వెనుకడుగు వేయకుండా నిత్యం ప్రజల సమస్యల కొరకు పోరాడుతూ,బెదిరింపులకు, గురి చేసిన కూడా ఎవరికి భయపడకుండా సమస్యలను ఎదుర్కొని,నిత్యం ప్రజలకు ,యువతకు అండగా నిలవాలని...పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందారన్నారు. తీన్మార్ మల్లన్న కు ఓటు వేసిన పట్టభద్రులందరికీ, మా తీన్మార్ మల్లన్న టీం సభ్యులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఈనాడు అధినేత రామోజీరావుకి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టంణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మీడియా మిత్రులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి ఈనాడు అధినేత రామోజీరావు రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రామోజీరావు మరణం తెలుగు దిన పత్రికా మీడియా వ్యాపార రంగాలకు తీరని లోటని అన్నారు.తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందని అక్షర వీరుడు రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాల విక్రయాలు ఆపాలని ఎమ్మెల్యేకు వినతి

## -ఉపాధి కోల్పోతున్నామని బుక్ స్టోర్ వ్యాపారుల ఆవేదన



**తరంగాలు/తొర్రూర్.....**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్ ఇతర స్టేషనరీ సామాన్ల విక్రయాలు నిలిపివేయాలని కోరుతూ స్టేషనరీ బుక్స్ వ్యాపారులు గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గంజి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు చేపట్టడం వల్ల తమ ఉపాధి కోల్పోతూ ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలో విక్రయాలు చేపట్టొద్దని ఉత్తర్వులు జారీ చేసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం మాత్రం విద్యార్థుల తల్లిదండ్రులకు పుస్తకాలు కొనాలని ఆదేశాలు జారీ చేస్తూ మెసేజ్లు పెడుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో స్టేషనరీ వ్యాపారులు శోభన్,ఉప్పలయ్య,వెంకట్, సూరిబాబు,వసంత్ ఉన్నారు..

# మందు బాబు హల్చల్

**తరంగాలు-మేడ్చల్**



మేడ్చల్ జిల్లా కండ్లకొయ్య జాతీయ రహదారిపై ఓ తాగుబోతు వీరంగం సృష్టించాడు. రహదారి మధ్యలో పడుకుని రాకపోకలకు ఆటంకం కలిగించాడు. స్థానికులు పక్కకు రమ్మని చెప్పినా వినకుండా తలకు గాయంతో రోడ్డుపై బైఠాయించాడు. స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేసి మందుబాబు తల గాయానికి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే పోలీసులు రాకుండా నాకు వైద్యం ఎందుకు చేశారంటూ అంబులెన్స్ డ్రైవర్ తో వాదనకు దిగాడు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# తీన్మార్ మల్లన్న గెలుపులో బీర్ల ఐలన్న కృషి అభినందనీయం

**-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**
నల్లగొండ, వరంగల్, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కృషి అభినందనీయమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కొనియాడారు. ప్రతి పక్షాలు చేసిన పల్లి బఠాణీల అవమానాల దాడులను తిప్పి కొట్టి, బిట్స్ పిలానీ కన్నా ఓయూ, కేయూ ఇతర ప్రభుత్వ విశ్వ, విద్యాలయాలు తక్కు వేమి కాదని బలంగా వాదించి ప్రభుత్వ విశ్వ విద్యాలయాల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటి ఓయూ,కేయూ ఇతర విశ్వవిద్యాలయాల నిరుద్యోగ పట్టభద్రులను మల్లన్న వైపు నడిపించి ఆలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మల్లన్నకు అండగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు ఉత్సాహ పరుస్తూ తీన్మార్ మల్లన్న ఘన విజయంలో భాగస్వాములైన బీర్ల ఐలన్న కృషి నిజంగా అభినందనీయని వెంకటేష్ గౌడ్ పునరుద్ఘాటించారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్న గెలుపులో మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యురాలు,మరియు మల్లన్న టీం ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల బాద్యురాలు బుద్దుల సునీత అక్క కృషి కూడా మరువలేనిదని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ప్రతి మండలంతో పాటు మారు మూల పల్లెల్లో తండాల్లో గూడాల్లో ఉన్న పట్టభ్రదులను స్వయంగా కలిసి తీన్మార్ మల్లన్న గెలుపులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు.

## చట్ట సభకి ఎన్నికైన సామాన్యుడు, తీన్మార్ మల్లన్నకు ధ్రువపత్రాన్ని అందజేసిన

**- కలెక్టర్: హరిచందన దాసరిలి**




**తరంగాలు /తరంగాలున్యూస్**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015, 2019లో జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అప్పట్లో (టిఆర్ఎస్ ) విజయం సాధించగా 2024 ఏర్పడ్డ పట్టభద్రుల ఉపఎన్నిక ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించారు తీన్మార్ మల్లన్నకు జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన శుక్రవారం రాత్రి ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

# రామోజీరావు మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,వారి కమిటీ సభ్యులతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు మీడియా రంగంలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించుకున్నారని అన్నారు. ఈనాడు దినపత్రిక ద్వారా తన కలంతో ఒక సమాజాన్ని ప్రభావితం చేసిన ఆయన ఇక లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని అన్నారు. తన లాంటి దార్శనీకులు నూటికో కోటికో ఒకరు ఉంటారు. ఆయన మన మధ్యన ఇక లేరు అన్న వార్త నన్ను ఎంతగానో బాధించింది. ఆ మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహృదయ అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి చోటే, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో మాజీ సర్పంచ్ దంపతులు

**-గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ ను అందజేసిన మాజీ సర్పంచ్ దంపతులు**
**-గ్రామానికి ఎన్నో విధాల సహాయ సహకారాలు అందిస్తున్న రావుల మమత జగదీష్ రెడ్డి దంపతులు**




**తరంగాలు/తొర్రూర్**
మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండలం కేంద్రంలోని అరిపిరాల గ్రామంలో మాజీ సర్పంచ్ రావుల మమత జగదీష్ రెడ్డి కుటుంబం గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారు.ఆ గ్రామానికి సామాజిక సేవలో ప్రతినిత్యం ముందు ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గతంలో ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. అరిపిరాల గ్రామం నుండి కర్కాల వెళ్లే రోడ్డు కొరకు తన సొంత డబ్బులతో భూమి కొనుగోలు చేసి రోడ్డు పనులు చేయించారు. పెద్ద చెరువు ఎస్సారెస్పీ కెనాల్ కాలువ, శివాలయం ప్రహరీ గోడ, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో వాటర్ ప్లాంట్ , బీరువాలు, గ్రామంలో సిసి కెమెరాలు,సెంట్రల్ లైటింగ్, బతుకమ్మ విగ్రహం,హెల్త్ సబ్ సెంటర్ దగ్గర రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు. వీటి కొరకు లక్షల రూపాయలు తన సొంత డబ్బులు ఖర్చు చేసి రావుల మమత జగదీష్ రెడ్డి గ్రామ అభివృద్ధిలో ఎంతో సహాయ పడినారు అని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లపు మల్లయ్య,డిసిసిబి డైరెక్టర్ వల్లపు లింగయ్య, సుంచు సంతోష్, చెవిటి సుధాకర్, వల్లపు ఐలోని, తోట మురళి, పాషా, అశోక్, యువజన సంఘం అధ్యక్షులు సభ్యులు గ్రామ కార్యదర్శి ఆరేళ్ల దేవయ్య, శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....

# గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు " ఆల్ ది బెస్ట్ " చెప్పిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**-టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ కి అన్ని ఏర్పాట్లు పూర్తి**
**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**
**-గ్రూప్ 1 పరీక్షా నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**
**-ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**



జూన్ 9 ఆదివారం రోజున టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. పరీక్ష ఏర్పాట్లలో కట్టు దిట్టమైన భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని, పరీక్ష సెంటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం నాడు గూగుల్ మీట్ ద్వారా గ్రూప్ 1 పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ రంగనాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గ్రూప్ వన్ రీజినల్ కో కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావులు
చీఫ్ సూపర్డెంట్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుత జిల్లాలో 12 సెంటర్లు ఉన్నాయని, ఒక్కొక్క సెంటర్ కి పరీక్షా కేంద్రాల విస్తీర్ణాన్ని బట్టి 4412 మంది అభ్యర్థులను సిటింగ్ అరేంజ్మెంట్ చేయడం జరిగిందని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ నిబంధనలన్నియు టీజీపీఎస్సీ నిబంధనలను అనుసరించి ఏర్పాటు చేయడం జరిగిందని, హాల్ టికెట్ వెనకాల ఉన్న నిబంధనలను ప్రతి ఒక్క అభ్యర్థి క్షుణ్ణంగా చదివి వాటిన అనుసరించి పరీక్ష రాయవలసిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈసారి గ్రూప్1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ ఏర్పాట్లలో కొత్త నిబంధనల మేరకు ఓఎంఆర్ షీట్ పైన అభ్యర్థి పేరు ఉంటుందని, ఓఎంఆర్ షీట్ ఇవ్వగానే ముందుగా వారి పేరు ఉందో లేదో సరి చూసుకుని పరీక్షను ప్రారంభించవలసిందిగా జిల్లా కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు. మహబూబాబాద్ లో 7, తొర్రూర్ లో 5 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క సెంటర్ కి చీఫ్ సూపర్డెంట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ దిగువ పేర్కొన్నబడిన విధంగా పరీక్ష కేంద్రాలు ఉన్నాయని మహబూబాబాద్ లో మహర్షి విద్యాలయం, ఎన్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ఏకశిలా ఏంజెల్ స్కూల్, ఎస్ వి విద్యాలయ హై స్కూల్, శ్రీ చైతన్య ఇ టెక్నో స్కూల్, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి గర్ల్స్, అలాగే తొర్రూర్ లోని సెయింట్ పాల్స్ హై స్కూల్, టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ జూనియర్ కాలేజ్ గర్ల్స్, ఆర్యభట్ట హై స్కూల్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, సమత డిగ్రీ కాలేజ్ లలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలకి హాజరు అయ్యే అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే వారి వారి సెంటర్లకు ఉదయం 9.00 గంటలకే వెళ్లాలని, పరీక్ష ప్రారంభం ఉదయం 10.30 నుండి 1.00 వరకు ఉంటుందని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు సమయపాలన పాటిస్తూ టీజీపీఎస్సీ విధివిధానాలను అనుసరిస్తూ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు జరిగాయని అన్నారు. ఏదేని సందేహాలు ఉన్నట్లు అయితే టీపీఎస్సీ టోల్ ఫ్రీ నెంబర్ 799507 4803 కి కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు.

**-టీజీపీఎస్సీ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిబంధనలు**

1. అభ్యర్థులు నలుపు మరియు నీలం రంగు బాల్ పెన్నులు మాత్రమే వినియోగించాలి. 2. ఒరిజినల్ తో కూడిన హాల్ టికెట్ ను మాత్రమే తీసుకువెళ్లాలి.
హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో హాల్ టికెట్ పై సూచించబడిన చోట ఫోటోను అతికించాలి. 3. కలర్ ప్రింటర్ తో ఏ4 సైజ్ పేపర్ పై ముద్రించ బడిన హాల్ టికెట్ను మాత్రమే అనుమతి కలదు. 4.పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉదా. మొబైల్స్,వాచ్, తదితర పరికరాలు తీసుకు రాకూడదు. 5. బయోమెట్రిక్ థంబ్ ఇంప్రెషన్ ద్వారా అటెండెన్స్ తీసుకోబడును కావున మహిళలు చేతి వేళ్ళకు గోరెంటాకు లాంటివి పెట్టుకోకూడదు. 6. పరీక్షా కేంద్రానికి చెప్పులు మాత్రమే అనుమతి 7. పరీక్షా కేంద్రాన్ని ఒక్కరోజు ముందే సందర్శించినట్లయితే పరీక్ష నిర్వహణ రోజున వెతికే అవసరం లేకుండా ఉంటుంది. 8. పరీక్షా కేంద్రాలు 9.30 గంటలకు ప్రారంభం అగును 9.ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు పరీక్ష నిర్వహించడం జరుగును. 10. అభ్యర్థుల పరీక్ష సమయం నిర్దారించుటకు సెంటర్ ఇన్విజిలేటర్ చేతి గడియారం ధరించి రావచ్చు.. 11. పరీక్షకు హాజరయ్య అభ్యర్థులు హాల్ టికెట్ పై మూడు నెలల లోపు దిగిన పాస్ ఫొటోస్ అతికించి తీసుకురావాలి. 12. పిడబ్ల్యుడి అభ్యర్థులకు వారి హాల్ టికెట్స్ లో పేర్కొన్న విధంగా పరీక్ష రాసేందుకు ఎక్కువ సమయానికి కేటాయిస్తారు. 13. హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునుటకు www.tspsc.gov.in వెబ్ సైడ్ ద్వారా హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలి 14. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్లో ఫోటో సరిగా లేకపోతే అభ్యర్థి 3 పాస్ ఫొటోస్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా చివరి విద్యాభ్యాసం చేసిన సంస్థ యొక్క ప్రిన్సిపల్ / గెజిటెడ్ అధికారి చే ధృవీకరించి తీసుకురావాలి...15.పరీక్ష పూర్తి అయినప్పటికీ ఫలితాలు వచ్చే వరకు హెల్ టిక్కెట్ భద్రపరచుకోవాలి. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, గ్రూప్ 1 ఎగ్జామినేషన్ సూపర్డెంట్ భద్రకాళి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియాన్న, ఎస్సి కార్పొరేషన్ ఇ డీ బాలరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తిమ్మాపూరం గ్రామానికి వెళ్ళే రోడ్డు బాగుచేయండీ

**-పాదచారులు వాహన దారులకు ఇక్కట్లు**







**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని తిమ్మాపూరం ఎక్స్ రోడ్డు నుండి తిమ్మాపూరం గ్రామానికి వెళ్ళే రోడ్డు రాయిగిరి-మోత్కూర్ మెయిన్ రోడ్డును విస్తరణ సమయంలో తిమ్మాపూరం వెళ్ళే రోడ్డును కలుపుతూ నిర్మాణం చేయకపోవడంతో తిమ్మాపూరం వెళ్ళు రోడ్డు క్రిందికి ఉండటంతో మెయిన్ రోడ్డుపైకి రావాలన్నా, రోడ్డు దిగాలన్నా బ్రేక్ కట్టలా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహన దారులు ఎంతోమంది పడి గాయాలపాలయ్యారు. పాదచారులకు,ద్విచక్ర వాహన దారులకు,మోటారు కార్లు, భారీ వాహనాలు రోడ్డు ఎక్కాలన్నా దిగాలన్నా ఏన్నిజాగ్రత్తలు తీసుకుని ప్రయాణం చేస్తున్న మెయిన్ రోడ్డు వద్ద భారీ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని అధికారులు తిమ్మాపూరం ఎక్స్ రోడ్డు నుండి తిమ్మాపూరం వరకు రోడ్డకు ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని తిమ్మాపూరం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది



## -వర్ధన్నపేట జర్నలిస్టులు...





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

జర్నలిజానికి విశ్వసనీయత,విలువలు జోడించిన ఘనత రామోజీరావు కే దక్కుతుందని,తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని వర్ధన్నపేట జర్నలిస్టులు అన్నారు. శనివారం ఉదయం ఈనాడు,ఈటీవి సంస్థల అధినేత రామోజీరావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా రామోజీరావు మీడియా రంగంలో చేసిన సేవలను కొనియాడుతూ వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన రామోజీరావు సేవలు గుణాత్మకమైనవని జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. తెలుగు పత్రికా రంగంలో రామోజీ రావు మకుటం లేని మహారాజు అని ,తెలుగులోనే కాదు దేశ పత్రికా రంగంలో ఓ కొత్త ఒరవడిని సృష్టించి,భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు.ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారిదిగా ఉండి ఎనలేని సేవలందించిన ఈనాడు,ఈటీవి సంస్థల అధినేత రామోజీరావు మరణం కలచివేసిందని వారన్నారు. మీడియా రంగంలో ఆయన చేసిన సేవలను స్మరిస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కూరాలని వర్ధన్నపేట జర్నలిస్టులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సమ్మయ్య, రమేష్, అహ్మద్ ,సత్యం, రవీందర్, టి రమేష్, రాజు, ప్రవీణ్ ,సుమన్ ,రాజేష్, ఎం రాజు, హరీష్ ,భాస్కర్ ,నాగరాజు, సురేష్, శివ కుమార్, వేణు, నేతలు త ల్ల కుమారస్వామి మైస సురేష్, రవి, చీటూరి రాజు, పోశాల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో పాటిష్టమైన బందోబస్త్

### -జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



**వికారాబాద్ తరంగాలు**

జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా కట్టుదిట్టమైన బందోబస్త్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, యాలల్ లలో మొత్తం 13 గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 5468 మంది అభ్యర్థులు ఉన్నారని, పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి ఆటంకాలు కల్గకుండా కట్టుదిట్టంగా బందోబస్త్ ను ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుంది కావున ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా గుమికుడి ఉండవద్దు, ఇట్టి విషయం పైన పోలీస్ అధికారులకు సహకరించాలని, అభ్యర్థులకు ట్రాఫిక్ లేదా ఇతర ఏదైనా ఇబ్బంది ఉంటే డైల్ 100 కి కాల్ చేసి పోలీస్ అధికారుల సహాయం తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఇసుక క్వారీ పై ఉక్కు పాదం మోపిన తాసిల్దార్....



**తరంగాలు ప్రతినిధి, వెంకటాపురం :-**

మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామం గోదావరి లో గల ఇసుక క్వారీ నుండి ఇసుకను టిప్పర్ ల ద్వారా డంపింగ్ యార్డ్ కు అక్రమంగా రవాణా చేయుచుండగా (2)టిప్పర్ లను పట్టుకొని తహసిల్దార్ కార్యాలయము నకు తరలించారు వెంటనే తాసిల్దార్ ఆ టిప్పర్ ను సీజ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ తో పాటు గా సిబ్బంది పాల్గొన్నారు .

## ఘనంగా జాతీయ లోక్ అదాలత్





**భువనగిరి తరంగాలు**

శనివారం జాతీయ లోక్ అదాలత్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణల లో ఉదయం 10.30 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించబడింది. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు ప్రారంభించారు. ఈ కార్యాక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందచేయటమే కాకుండా లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణములో ఉండటమే కాకుండా, సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు, ఆర్ధిక ప్రగతికి తోడ్పడుతుందని, రాజీయే రాజ మార్గమని, లోక్ అదాలత్ లో వరకట్నం క్రిమినల్ కేసులోని ఇరువురు భార్యా భర్తలు వారి వివాదాన్ని విడనాడి తిరిగి వారి వైవాహిక జీవనములో కలువటం విశేషం అని తెలిపి జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేయడమైనదని, కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారని, పోలీసువారు వివిద రకాల విధులలో నిమగ్నమై ఉంటూ సమయం కేటాయించలేని పరిస్తితులలో కూడా జిల్లాలోని పెండింగు కేసులను పరిష్కరించవలెనని చేసిన సూచనలకు అనుగుణముగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యాక్రమము లో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, ఎ.సి.పి రవీందర్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, ఎ.పి.పి.ఒ సౌజన్య, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జయపాల్, జి.శంకర్, కక్షిదారులు, పోలీసు యంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 8421 క్రిమినల్ కేసులు, 6 సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు 15, ఎస్.బి.ఐ. 13 కేసులను, ట్రాఫిక్ చలాన కేసులు 13974 మొత్తం 22429 పరిష్కరించబడ్డాయి.

## రాజీ మార్గమే రాజా మార్గం

### -హై కోర్ట్ జడ్జీ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్



**రంగారెడ్డి తరంగాలు**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలో గల అన్ని కోర్ట్ ప్రాంగణాలలో ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్ట్ జడ్జీ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ పాల్గొన్నారు. జాతీయ లోకాదాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ లోకదాలత్ లో సెటిల్ చేసుకోవడం ద్వారా తాము సివిల్ కేసులలో చెల్లించిన కోర్ట్ ఫీస్ కూడా తిరిగి పొందొచ్చు అని చెప్పారు. తమ కేసులను అనగా ఆస్తి పరమైన కేసులు మరియు కుటుంబ సమస్యల కేసులు పరిష్కారం చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్ మరియు మధ్యవర్తిత్వం ఒక మంచి వేదిక అని చెప్పారు. లోక్ అదాలత్ లో కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టే అని అన్నారు. కేసులు పరిష్కారం చేసుకోవడం లో ఇట్టి లోక్ అదాలత్ లు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు ఇలాంటి సదవకాశాన్ని కక్షిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా రాష్ట్రము లో ప్రధమ స్థానం లో ఉండాలి అని ఆశించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ వేదిక ద్వారా కుటుంబ తగాదాలతో విడిపోయిన ఒక జంటను హై కోర్ట్ జడ్జీ గారు వారి చేతుల మీదుగా పుష్ప గుచ్చములు అందించి సంతోషంగా జీవించాలని ఆ జంటను కలుపుతూ ఆశీర్వదించినారు. కలిసిన జంట కూడా ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్య ని పరిషరించుకున్నందుకు సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఇట్టి జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహన ప్రమాదభీమా కేసులు, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు రికవరీ, ఎలక్ట్రిసిటీ కేసులు, ప్రీలిటిగేషన్ కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు,

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

## ప్రభుత్వ విప్ ను కలిసిన మున్నూరు కాపులు

### -ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు :** ఉమ్మడి ధర్మపురి మండలం తో పాటు జగిత్యాల జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన మున్నూరు కాపులు శనివారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురి క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి ఎల్ ఎన్ గార్డెన్ లో జరిగే జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని అడ్లూరిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ను మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓడ్నాల రాజశేఖర్, రాచకొండ శ్రీరాములు, చిట్ల రమణ, పుప్పాల గంగాధర్, లైశెట్టి వెంకటి, జంగిలి ఓంకార్, సౌల్ల భీమయ్య, సౌల్ల నరేష్, సంగి నర్సయ్య, సంగి ఆనంద్, గాండ్ల రమేష్, సీర్నెని నరేష్, సంగి చిన్న నర్సయ్య, చుక్క గంగారెడ్డి, భీమ సంతోష్, సమిండ్ల శ్రీనివాస్, తీగల వెంకన్న, మసర్తి రాజిరెడ్డి, దసర్తి పూర్ణ చందర్, పోలంపెల్లి మల్లేశం, సీగిరి అంజన్న, చుక్క తిరుపతి, సుంకం గంగారెడ్డి, కేతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**-విద్య హక్కు చట్టం ప్రకారం ప్రవేట్ పాఠశాలలో 25 ఉచితంగా పేద విద్యార్థులకు విద్యను అందించాలి**

**-కొల్లాపూర్ ఎంఈఓ ఆఫీస్ విష్ణు గారికి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు**

**తరంగాలు ప్రతినిధి :కోడేరు/కొల్లాపూర్,** ఈ సందర్భంగా BRSV విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ కొల్లాపూర్ లో ప్రవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా యూనిఫామ్ పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ప్రవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25



శాతం పేద మధ్యతరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని విద్యా అనేది సేవా కిందికి వస్తుందని కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల విద్య అనేది వ్యాపారంగా మారిందని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోకుండా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇస్తున్నారని అందుకు నిదర్శనమే జిల్లాకు ఒక డీఈవో ఉండాల్సింది పోయి రెండు జిల్లాలకు ఒక డివో ను ఇన్చార్జిలుగా కేటాయిస్తూ విద్యావ్యవస్థ పర్యవేక్షణ లోపం జరుగుతుందని అలాగే మండలానికి ఒక ఎంఈఓ ఉండాల్సింది ఆరు మండలాలకు ఒక ఎంఈఓ ను ఇన్చార్జిగా నియమిస్తూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు తక్షణమే డీఈవో ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గణేష్ .శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## బడి ఈడు పిల్లలను బడికి పంపించండి..



**తరంగాలు,వెంకటాపురం:-** శనివారం రోజు ఉదయం వెంకటాపురం మండల పరిధిలోని కర్రివాని గుప్ప గ్రామములో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో నిర్వహించడం జరిగింది అందులో భాగంగా స్థానిక ప్రజల తో మాట్లాడుతూ. కాలం చెల్లిన సిద్ధాంతాల తో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న విప్లవ పార్టీ లకు ఎవరు సహకరించకూడదని వారివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని అందువల్లనే ఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించి నట్లైతే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవల్సిందిగా కొరార అదే విదంగా మావోయిస్ట్ పోస్టర్స్ చూపించి, అట్టి పోస్టర్స్ ను ఊర్లో అంటించి అందులోని వారెవరైనా కనిపించినట్లతే వెంటనే సమాచారం అందించవలసిందిగా తెలియజేశారు సమాచారం అందించిన వ్యక్తుల వివరములు గోప్యంగా ఉంచి వారికి తగిన బహుమతి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు అదేవిధంగా గ్రామంలోని తల్లిదండ్రులందరూ కూడా 6 నుండి 14 సంవత్సరాల వయసు గల వారి పిల్లలందరినీ తప్పకుండా అందుబాటులో ఉన్న పాఠశాలలో చేర్పించవలసిందిగా తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపిటిసి స్వాతి రవి



**గూడూరు తరంగాలు** గూడూరు మండలం దామరవంచ గ్రామంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు మృతి చెందిన వరిపల్లి భవాని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి స్వాతి రవి నాయక్ 25 కేజీల బియ్యం మరియు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్లు నునావతు మోతీరం భుఖ్య దేవా నునావతు వీరన్న గాదె వెంకటరెడ్డి గాదె నర్సింహారెడ్డి పొన్నం మల్లేష్ అల్లం మల్లయ్య డీజే రమేష్ ధరావతు గోబ్రియా బానోత్ కిషన్ బానోత్ బిక్కు ధరావత్ సురేష్ బానోత్ వెంకన్న జరుపుల సుందర్ పాల్గొన్నారు

## రైతులకు వాన కాలం పంటల పై అవగాహన కల్పించాలి

**– కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్/ తరంగాలు న్యూస్** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువుల కొరత లేకుండా చూడాలని నిబంధనల మేరకు జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి ఏఈఓ లు రైతులకు వానాకాలం పంటల పైన అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయశాఖ అధికారులతో విత్తనాలు మరియు ఎరువులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశము నిర్వహించినారు. జిల్లాలోని ప్రతి విత్తన దుకాణాలను క్షుణంగా తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వానకాలానికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన పడవద్దు అని ఏదైనా సమస్య ఉన్నట్లయితే వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా లో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీములు (వ్యవసాయాఖ అధికారి, పోలిసు అధికారి, రెవెన్యూ అధికారులు టీమ్ గా ఏర్పాటు చేసి విత్తనాల దుకాణాలను తరచుగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఉన్న డీలర్లు వారి నియమ నిబంధనలు పాటిస్తూ, రైతులకు నాణ్యమైన విత్తనాలం, ఎరంవులనం విక్రయించాలని, నిబంధనలు పాటించని విత్తన డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నకిలి విత్తనాల పై నిఘాపెట్టి, ఎవరైన నకిలి విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై విత్తన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. వానాకాలం సీజనకు సరిపడ విత్తనాలు మరియు ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. విత్తన సరఫరా ఎక్కడ ఇబ్బంది లేకుండా సక్రమముగా జరిగేటట్లు చూసుకొవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ మరియు వివిధ మండలాల వ్యవసాయ శాఖ ఏ ఇ ఓ లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్

### -ధారావత్ కొమ్మలు



**గూడూరు తరంగాలు** గూడూరు మండలం దామరవంచ గ్రామంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు మృతి చెందిన వరిపల్లి భవాని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ కొమ్మాలు నాయక్ 25 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారం శీను తీగల రవి ఉప్పలయ్య మాజీ ఎంపీటీసీ వెంకన్న గడిల మైపాల్ మాజీ వార్డ్ మెంబర్ శీను రాఘవరెడ్డి గోనె చంద్రు మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## వాహనాలను దొంగిలించే ముఠాను పట్టుకున్న వన్ టౌన్ సి ఐ. కరుణాకర్, మరియు సిబ్బంది.

**– మూడు ఆటోలు,ఒక కారు మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం.**



**తరంగాలు //కొత్తగూడెం టౌన్ //** ఈ రోజు ఉదయం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు.కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది.ఈ ముఠాలో వి.ఎం బంజరు,పెనుబల్లికి చెందిన గోపి,శ్రీను అను వ్యక్తులు విద్యానగర్ కాలనీ,చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు.వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు, శివరాం,కొటయ్య,గద్దల శివ,లక్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు.భద్రాచలం,పాల్వంచ,కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను,బైకులను, %శ్రీ%కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు.ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు.వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు.వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.పట్టుబడిన వీరివద్ద నుండి ఒక కారు,మూడు ఆటోలు,ఒక బైకును స్వాదీనం చేసుకోవడమైనదని వెల్లడించారు.

## ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ను కలిసిన ప్రముఖులు



**వికారాబాద్ తరంగాలు** ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, వైభవ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ స్టార్ హీరో కొడుకుతో శ్రీలీల రొమాన్స్..



టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు శ్రీలీల. పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమై ధమాకా మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగు సినీ పరిశ్రమలో శ్రీలీల క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. దీంతో ఒకే ఏడాది దాదాపు అరడజనుకు పైగా సినిమాలను అనౌన్స్ చేసి ఆశ్చర్యపరిచింది. కంటెంట్?తో సంబంధం లేకుండా వరుస ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వెండితెరపై సందడి చేసిన ఈ బ్యూటీకి కొన్ని చిత్రాలు షాకిచ్చాయి. బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఫుల్ ఫాంలో ఉన్న శ్రీలీల ఖాతాలో కొన్ని డిజాస్టర్స్ వచ్చి చేరాయి. దీంతో సినిమాల ఎంపికపై కాస్త దృష్టి పెట్టింది. కంటెంట్, పాత్ర ప్రాధాన్యత చూసి సినిమాలు ఎంచుకోవాలని నిర్ణయించుకుందట. దీంతో కొన్ని రోజులుగా మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయకుండా సైలెంట్ అయ్యింది. ఈ క్రమంలో తాజాగా శ్రీలీలకు సంబంధించిన ఓ న్యూస్ ఇప్పుడు నెట్టింట వైరలవుతుంది అదెంటంటే.. ఇన్నాళ్లు తెలుగు ఇండస్ట్రీలో సత్తా చాటిన ఈ బ్యూటీ ఇప్పుడు బాలీవుడ్?లోకి ఎంట్రీ ఇస్తుందట. హిందీలో స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ హీరోగా ఇంట్రడ్యూస్ కానున్నాడు. మొదటి నుంచి డైరెక్షన్ పై ఫోకస్ చేసిన ఇబ్రహీం.. ఇప్పుడు హీరోగా బిగ్ స్క్రీన్ పై సందడి చేసేందుకు రెడీ అయ్యాడట. కరణ్ జోహార్ తెరకెక్కించిన రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన ఇబ్రహీం హీరోగా అడియన్స్ ముందుకు రాబోతున్నాడు. ప్రస్తుతం సర్జమీన్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఇందులో కాజోల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు పోషించగా..ధర్మ

# లవ్ స్టోరీస్ కి కేర్ అఫ్ అడ్రస్ గా మరీనా సాయి పల్లవి..

## నెక్ట్స్ ఆ హీరోతోనే.



ఇండస్ట్రీలో బాగా ఫేమ్ తెచ్చుకున్న వారిని గమనిస్తే, ఏదో ఒక పాయింట్ వాళ్లకు బాగా ప్లస్ అయి ఉంటుంది. అలా సాయిపల్లవికి బిగ్గెస్ట్ ఎసెట్ అయిన విషయం లవ్ స్టోరీస్ కాస్త ఎమోషన్‌కి ఇంపార్టెన్స్ ఉన్న ఇంటెన్స్ లవ్ స్టోరీస్ అయితే పల్లవి పేరు ఫస్ట్ వినిపిస్తుంది. అలా లేటెస్ట్ గా రౌడీ హీరో సినిమా విషయంలో ఆమె పేరు మరోసారి వైరల్ అవుతోంది. సాయిపల్లవి పేరు ఇప్పుడు మళ్లీ టాలీవుడ్‌లో వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండ హీరోగా దిల్‌రాజు నిర్మిస్తున్న సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవిని ఫిక్సయ్యారనే మాట మళ్లీ జోరందుకుంది. ఇటీవల పల్లవి కథ విన్నారని, పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారన్నది కూడా టాక్. అందమైన ప్రేమకథతో రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుంది ఈ మూవీ కాస్త రా అండ్ రస్టిక్ టచ్ ఉండి, అందులో అద్భుతమైన లవ్‌స్టోరీ ఉంటే, మేకర్స్ ఫస్ట్ ఛాయిస్ సాయిపల్లవే అవుతున్నారు. ఆమె నార్త్ లో బిజీ అవుతున్నా, ట్రెండీ గర్ల్ గా మారుతున్నా. ఈ తరహా పాత్రలు మాత్రం ఆమె తలుపులు తడుతూనే ఉన్నాయి. పక్కా లవ్ స్టోరీలకు కేరాఫ్‌గా మారిపోయారు సాయిపల్లవి. ప్రస్తుతం తండేల్‌లో నటిస్తున్నారు సాయిపల్లవి ఈ సినిమాతో పాటు నార్త్ లో రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు విజయ్ దేవరకొండ సినిమాకు సైన్ చేస్తారనే మాట వినిపిస్తోంది. న్ని బట్టి ఈ ఇయర్ ఎండింగ్ నుంచీ ప్రతి అకేషన్‌కీ ఏదో ఒక రకంగా పలకరిస్తూనే ఉంటారన్నమాట ఈ బ్యూటీ.

# ఆమెతో రొమాంటిక్ సీన్స్‌లో నటించలేను



స్టార్ హీరో విజయ్ సేతుపతి త్వరలోనే మహారాజ మూవీతో అలరించేందుకు సిద్ధమయ్యారు. ఈ మూవీ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు విజయ్. హీరోయిన్ కృతిశెట్టితో సినిమాలు తిరస్కరించడానికి గల కారణాన్ని ఆయన వివరించారు. తా నటించిన 'డీఎస్పీ' సినిమాలో కృతిని హీరోయిన్‌గా తీసుకుంటే చేయలేనని చెప్పారట. అందుకు కారణం ఉప్పెనలో కృతికి తండ్రిగా నటించడమే అన్నారు. కుమార్తెగా నటించిన అమ్మాయితో రొమాంటిక్ సీన్స్ చేయలేనన్నారు విజయ్ సేతుపతి. ఉప్పెనలో కొన్ని క్లైమాక్స్ సన్నివేశాల్లో నటిస్తున్నప్పుడు కృతి కంగారు పడిందని, అప్పుడు తాను కృతితో.. నాకు నీ వయసు ఉన్న కుమారుడు ఉన్నాడు. నన్ను నీ తండ్రిగా భావించు అని ధైర్యం చెప్పానన్నారు. కూతురిగా భావించిన ఆమెకు జోడీగా నటించడం తనవల్ల కాదు అని విజయ్ సేతుపతి వివరించారు. గతంలోనూ ఓ సందర్భంలో ఈ విషయాన్ని విజయ్‌సేతుపతి ప్రస్తావించారు. ఉప్పెన తర్వాత రెండు సినిమాల్లో హీరోయిన్‌గా కృతిని ఎంపిక చేయగా.. ఆయన తిరస్కరించారట. ఇక మహారాజ సినిమా విషయానికొస్తే.. విజయ్ సేతుపతి ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఇది. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా జూన్ 14న విడుదల కానుంది.





# రామోజీ మరణపై రజనీకాంత్ దిగ్భ్రాంతి

ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీ రావు మృతిపట్ల కోలీవుడ్ నటుడు సూపర్ స్టార్ రజినీకాంత్ సంతాపం తెలిపారు. నా గురువు, శ్రేయోభిలాషి అయిన రామోజీ రావు గారి మరణవార్త విని నేను చాలా బాధపడ్డాను. జర్నలిజం, సినిమా, రాజకీయాల్లో గొప్ప కింగ్‌మేకర్‌గా చరిత్ర సృష్టించిన వ్యక్తి. అతను నా జీవితంలో నాకు మార్గదర్శకుడు ప్రేరణ కలిగించిన వ్యక్తి. అతని ఆత్మకు శాంతి కలుగుగాక అంటూ రజినీకాంత్ రాసుకోచ్చాడు

# సైలెంట్ కిల్లర్‌గా మారుతున్న మీనాక్షి చౌదరి

## ఏంటి ఇంత చేంజ్.?



ఇండస్ట్రీలో ఎవర్నీ ఎప్పుడు తక్కువగా అంచనా వేయకూడదు. ఎవరి టైమ్ ఎప్పుడు ఎలా టర్న్ అవుతుందో చెప్పడం కష్టం. ఇప్పుడు కూడా ఇదే జరుగుతుంది. శ్రీలీల జోరు కాస్త తగ్గగానే మరో హీరోయిన్ నేనున్నానంటూ టాప్ చైర్ వైపు అడుగులు వేస్తున్నారు విశ్వక్ సేన్ టూ విజయ్ వరకు నటిస్తూ.. సైలెంట్ కిల్లర్ ఆఫ్ సౌత్ సినిమాగా మారిపోతున్న ఆ బ్యూటీ ఎవరో చూద్దామా..? కొందరు హీరోయిన్లకు అదృష్టం కాస్త ఆలస్యంగా తలుపు తడుతుంది. ఇప్పుడు మీనాక్షి చౌదరి విషయంలోనూ ఇదే జరుగుతుంది. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన ఈ బ్యూటీ.. రవితేజ ఖిలాడీలో నటించారు కానీ రెండూ ఫ్లాప్ అవ్వడంతో ఈమెపై చర్చ జరగలేదు. హిట్ 2 హిట్టైనా కరెక్ట్ బ్రేక్ అయితే రాలేదు ఈ బ్యూటీకి. శ్రీలీల జోరు కాస్త తగ్గుతుండటంతో ఇప్పుడు మీనాక్షి పేరు గట్టిగా వినిపిస్తుంది పైగా మొన్న గుంటూరు కారంలో శ్రీలీలతో పాటు నటించారు ఈ బ్యూటీ. ఇంపార్టెన్స్ లేని కారెక్టర్ ఇచ్చినా బాగానే రిజిష్టర్ అయ్యారు ఈ భామ. ప్రస్తుతం చేతినిండా సినిమాలున్నాయి మీనాక్షి చౌదరికి. తెలుగుతో పాటు తమిళంలోనూ దున్నేస్తున్నారు దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరి లక్కీ భాస్కర్‌తో పాటు విశ్వక్ సేన్ మెకానిక్ రాఖీ.. వరుణ్ తేజ్ పాన్ ఇండియన్ సినిమా మట్కాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు మీనాక్షి చౌదరి. ఇక విజయ్ హీరోగా వెంకట్ ప్రభు తెరకెక్కిస్తున్న లోనూ మీనాక్షే హీరోయిన్. సినిమాకు 2 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నారని తెలుస్తుంది. ఇవన్నీ హిట్టైతే అమ్మడి రేంజ్ మరింత పెరగడం ఖాయం.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**